సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నిజాంపేట, ఫిబ్రవరి 18 : మండలంలోని వెంకటాపూర్(కె) గ్రామానికి చెందిన మంగళి మణెమ్మకు రూ.14 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఈ మేరకు మంగళవారం స్థానిక నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి నాయకులు ప్రవీణ్‌రెడ్డి, భాస్కర్ గౌడ్, అనిల్, నర్సింహులు, శంకర్, సిద్ధయ్య తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, నాయకులు

బాల్యవివాహాలపై అవగాహన కల్పించాలి

అల్లాదుర్గం, ఫిబ్రవరి 18 : బాల్యవివాహాలను అరికట్టేందుకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి హైమావతి సూచించారు. అల్లాదుర్గం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు మంగళవారం ప్రాజెక్టు స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్‌లైన్ రికార్డులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి చిన్నారికి పౌష్టికాహారం అందించాలన్నారు. పౌష్టికాహార లోపం ఉన్న చిన్నారులై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారి హైమావతి

సమావేశంలో డీహెచ్‌ఈడబ్లూ సంతోషి, సూపర్‌వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలి

వెల్దుర్తి, ఫిబ్రవరి 18 : ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వీవోఏలు, సీసీలు తమ విధులను నిర్వర్తించి లక్ష్యాలను చేరుకోవాలని డీఆర్డీవో పీడీ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం వెల్దుర్తి ఐకేపీ కార్యాలయంలో వీవోఏలు, సీసీలతో పీడీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ, రుణాల మంజూరు, రికవరీ, స్త్రీనిధి రుణాల మంజూరు రికవరీలో నిర్లక్ష్యం వహించరాదని, రుణాలు ఇప్పించడమే కాకుండా వాటిని చెల్లించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్త్రీనిధి ఆర్ఎం గంగారాం, ఏపీఎం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి ఐకేపీలో సమీక్ష నిర్వహిస్తున్న డీఆర్డీవో పీడీ శ్రీనివాసరావు

మల్లన్నజాతరలో ఎమ్మెల్యే పూజలు

జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

శివ్వంపేట, ఫిబ్రవరి 18 : శివ్వంపేట మండలం చెన్నాపూర్‌లో రెండురోజులుగా నిర్వహిస్తున్న మల్లన్నజాతరకు మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరై మల్లన్నస్వామిని దర్శించుకున్నారు. మల్లన్నస్వామి ఆశీర్వాదంతో మండల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ పబ్బుమహేశ్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, మాజీ సర్పంచ్ బోళ్ల భారతి భిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ ప్రభార్‌రెడ్డి, నాయకులు యాదాగౌడ్, సంతోష్‌రెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బోళ్ల ఆంజనేయులు, రాంచందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్, బాబురావు తదితరులు ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నర్సాపూర్, ఫిబ్రవరి 18 : రాజ్యాంగపరంగా మహిళలకు ఎన్నో హక్కులు కల్పించినప్పటికీ ప్రస్తుతం మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటూ వెనుకంజలో ఉంటున్నారని మహిళ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి నాగమణి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దవింతకుంట సమీపంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మహిళ సాధికారికత విభాగము సంయుక్తంగా బేటీ బచావో బేటీ పడావోపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి నాగమణి మాట్లాడుతూ నేటి సమాజంలో భ్రూణ హత్యలు, లింగ వివక్షత, లైంగిక హింస, స్త్రీల అక్రమ రవాణా, బాల్యవివాహాలు సమాజ పురోగతికి, మహిళల అభివృద్ధికి అవరోధంగా ఉన్నాయని వెల్లడించారు.

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహిళ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి నాగమణి

జిల్లా సఖీ కేంద్రం అధికారి కళావతి, పోలీస్ విభాగం బరోసా అధికారి సౌమ్య, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ అడెప్పు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సురేశ్‌కుమార్, శ్రీనివాస్, మహిళ సాధికారిత విభాగం అధ్యాపకులు డాక్టర్ సమీరా, అనిత, రుక్మిణి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 18 : అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. మండల పరిధిలోని కామారం గ్రామానికి చెందిన సింగిల్‌విండో చైర్మన్ అంజిరెడ్డి తల్లి బాలమణి అనారోగ్యంతో మృతి చెందగా, మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్‌రెడ్డి పరామర్శించారు.

నివాళులర్పిస్తున్న సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి సుభాశ్‌రెడ్డి

ఉపాధిహామీ పనుల పరిశీలన

బెజ్జంకి, ఫిబ్రవరి 18: మండలంలోని గాగిల్లాపూర్, బేగంపేట గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను పీడీ జయదేవ్ ఆర్య, ఏపీడీ శ్రీనివాస్ గౌడ్ వేర్వేరుగా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధిహామీ కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. ఆయన వెంట ఏపీవో రాజాబాబు, సిబ్బంది ఉన్నారు.

గాగిల్లాపూర్‌లో గ్రామపంచాయతీలో అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న పీడీ

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

పాపన్నపేట ఫిబ్రవరి 18 : ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నార్సింగ్‌లో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం.. మధ్యప్రదేశ్‌కి చెందిన సంజీవ్ కుమార్ 25 ఉపాధి నిమిత్తం కామారెడ్డి జిల్లాలో గప్‌చుప్ బండిని నిర్వహించేవాడు. అక్కడ శ్రీలత పరిచయం ఏర్పడి ఇద్దరు వివాహం చేసుకున్నారు. కొన్ని నెలలుగా మద్యానికి బానిసగా మారాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసై మనస్తాపం చెంది సోమవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మంగళవారం భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

డంపింగ్‌యార్డు రద్దు చేసే వరకు ఉద్యమిస్తాం

నర్సాపూర్‌లో రిలే నిరాహారదీక్ష చేస్తున్న అఖిలపక్ష నాయకులు

అఖిలపక్ష నాయకులు

నర్సాపూర్, ఫిబ్రవరి18 : ప్యారానగర్‌లో నిర్మిస్తున్న డంపింగ్‌యార్డును నిలిపే వరకు ఉద్యమిస్తామని అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు. డంపింగ్‌యార్డు రద్దు చేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్ష నర్సాపూర్ పట్టణంలో మంగళవారం రెండోరోజు కొనసాగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ డంపింగ్‌యార్డుతో అటవీ, రాయారావు చెరువు కలుషితం అవుతాయని వెల్లడించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు భిక్షపతి, రిజ్వాన్, ఆంజనేయులు గౌడ్, రింగుల ప్రసాద్, రాంచందర్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ

శివ్వంపేట, ఫిబ్రవరి 18 : ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రమైన శివ్వంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ బూత్‌లను ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి సందర్శించి, పరిశీలించారు. పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీసులు గట్టిబందోబస్తు ఏ ర్పాటు చేయాలన్నారు. అనంతరం శివ్వంపేట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పలు రికార్డులను పరిశీలించి పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్పీ వెంట తూప్రాన్ సీఐ రంగకృష్ణ, స్థానిక ఎస్సై మధుకర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

శివ్వంపేట పోలింగ్‌బూత్ వద్ద సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

నర్సాపూర్‌లో..

నర్సాపూర్, ఫిబ్రవరి18 : నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి ఆవంఛనీయమైన సంఘటనలు జరుగకుండా తగిన చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఎస్సై లింగం, పోలింగ్ బూత్ అధికారులు ఉన్నారు.

విద్యార్థులకు నోటుబుక్కులు అందజేత

రామాయంపేట, ఫిబ్రవరి 18 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బీఆర్ఎస్ నాయకుడు రాగి ఉమామహేశ్వర్ నోటు బుక్కులు, పెన్నులు అందజేశారు. మంగళవారం రామాయంపేట మండలం సుతారిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బీఆర్ఎస్ నాయకులు వెళ్లి విద్యార్థులకు పెన్నులు, నోటుబుక్కులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు పెన్నులు, నోటుబుక్కులు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు

పంచాయతీల నిర్వహణకు నిధులు మంజూరు చేయాలి

ఎంపీడీవో రాజిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మండల కార్యదర్శులు

నిజాంపేట, ఫిబ్రవరి18 : గ్రామ పంచాయతీల నిర్వహణకు పెండింగ్‌లో ఉన్న నిధులను మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం ఎంపీడీవో రాజిరెడ్డికి మండల కార్యదర్శులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నిర్వహణలో భాగంగా చెత్త సేకరణకు వినియోగిస్తున్న ట్రాక్టర్ డీజిల్‌కు, వీధి దీపాల నిర్వహణ,పారిశుధ్య పనులు ఇతర పనులకు చెల్లించే నిధులు ఆగస్టు నెల నుంచి పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిధులను మంజూరు చేయకుంటే గ్రామ పంచాయతీల నిర్వాహణ కుంటుపడుతుందని, నిధులు త్వరగా మంజూరు చేయాలని ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. కార్యదర్శులు ఆరీఫ్ హుస్సేన్, చంద్రహాస్, రాములు, నర్సింహులు, యాదవలక్ష్మి ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

పాపన్నపేట ఫిబ్రవరి 18 : మండల పరిధిలోని కుర్తివాడ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. ఉత్తమ ఫలితాలు సాధించాల్సిందిగా సూచించారు. మధ్నాహ్న భోజనాన్ని పరిశీలించారు.

పదో తరగతి విద్యార్థులకు సూచనలు ఇస్తున్న డీఈవో

తూప్రాన్‌లో కార్డన్ సెర్చ్

తూప్రాన్, ఫిబ్రవరి 18 : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని కేసీఆర్ నగర్ డబుల్ బెడ్రూమ్ కాలనీలో మంగళవారం ఉదయం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఒక్కో బృందంలో ఏడెనిమిది మంది చొప్పున మొత్తం ఏడు టీమ్‌లను ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున మోహరించిన పోలీసులు ఉదయం 6 గంటల నుంచే తనిఖీలు నిర్వహించారు. డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐ రంగకృష్ణ, స్థానిక ఎస్సై శివానందం సహా 8 మంది ఎస్సైలు, 95 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. సరైన పత్రాలు లేని 92 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలను సీజ్‌చేశామని తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి తెలిపారు.

కార్డన్ సెర్చ్‌లో వివరాలు అడిగి తెలుసుకుంటున్న తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి

నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్

నిరుద్యోగుల హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ కుమార్

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 18 : డబ్బు సంచులతో వస్తున్న కాంగ్రెస్, బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలిస్తే వారి ఆస్తులను పెంచుకుంటారే తప్ప నిరుద్యోగుల సమస్యలపై గొంతు ఎత్తరని నిరుద్యోగుల హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, అశోక అకాడమీ చైర్మన్ అశోక్ కుమార్ అన్నారు. పదవుల కోసం కాదు పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి వస్తున్న విద్యావేత్త సామాజిక ఉద్యమకారుడు ప్రసన్న హరికృష్ణకు హక్కుల సంఘం, ఓయూ నేతలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలను ఇస్తామని నమ్మించి కేవలం 12 వేల ఉద్యోగాలు ఇచ్చి మోసం చేసిందన్నారు. 317 జీవో తీసుకువచ్చి ఇబ్బందులకు గురి చేశారని, ప్రస్తుతం ప్రభుత్వం ఉద్యోగులకు రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేని దుస్థితిలో ఉందని మండిపడ్డారు. ఓయూ విద్యార్థి సంఘం నేత గౌస్, కేపీఆర్, పట్టభద్రుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వరాచారి, సుకేశ్, ప్రణిత్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ కుమార్

వైభవంగా ఎల్లమ్మ బోనాలు

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 18 : మహిళల పూనకాలు.. పోతరాజుల విన్యాసాలు.. మహిళల కోలాటల మధ్య పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మాతా రేణుకాంబ (ఎల్లమ్మ) బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో రాందాస్ చౌరస్తాకు చేరుకొని అక్కడి నుంచి పాత బస్టాండ్, గోల్కొండ వీధి, ఆటోనగర్ మీదుగా బోనాల ఊరేగింపుగా మాతకు బోనాలు సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. గౌడ సంఘం అధ్యక్షుడు మంగ రమేశ్‌గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ విద్యాధర్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

ఈ సందర్భంగా రేణుకాంబ మాతకు ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గౌడ సంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వారి వెంట బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, నాయకులు లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

కార్మికులకు వెంటనే పీఎఫ్ చెల్లించాలి

మున్సిపల్ కార్యాలయం ఎదుట పీఎఫ్ ఇవ్వాలంటూ కార్మికులతో నిరసన

రామాయంపేట, ఫిబ్రవరి 18 : మున్సిపల్ కార్మికులకు వెంటనే పీఎఫ్ డబ్బులు ఇవ్వాలని లేకుంటే ఈనెల 20 నుంచి నిరసన దీక్షలు చేపడుతామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. మంగళవారం రామాయంపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులతో నిరసన వ్యక్తం చేశారు. కార్మికులు రోజంతా పనిచేసినా తగిన పనికి తగిన జీతం ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేయడం తగదన్నారు. పారిశుధ్య కార్మికులు రోజంతా పనిచేసినా కనీసం వారికి చేతులకు గ్లౌజులు, కాళ్లకు షూస్ కూడా ఇవ్వడం లేదన్నారు. కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. నిరసనలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

పాఠశాల సమస్యలు పరిష్కరించాలి



రాంపూర్‌లో ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేక ఆటస్థలానికి అనుకొని ఉన్న విద్యుత్ వైరు

పాఠశాలలో సరిపడా తరగతి గదులు లేక ఆరుబయట చదువుకుంటున్న విద్యార్థులు

నిజాంపేట, ఫిబ్రవరి 18 : మండలంలోని రాంపూర్ ఉన్నత పాఠశాల సమస్యల వలయంలో చిక్కుకుంది. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థుల సంఖ్య 58 ఉన్నది. బోధన సిబ్బంది సంతృప్తికరంగా ఉందని విద్యార్థులు తెలిపారు. కానీ వసతులు మాత్రం అంతంత మాత్రమే ఉన్నాయని పాఠశాల చుట్టూ ప్రహరీ లేక ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. పాఠశాల పక్కనే పంట పొలాల నుంచి విషసర్పాలు పాఠశాలలోకి రావడంతో భయాందోళనకు గురవుతున్నామన్నారు. ప్రహరీ లేక, పాఠశాల ఆటస్థలం అనుకొని వ్యవసాయ పొలం వద్ద పంట రక్షణలో భాగంగా రైతు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగ విద్యార్థుల పాలిట యమపాశంగా మారింది. అసంపూర్ణంగా ఉన్న కిచెన్ షెడ్, సరిపడా తరగతి గదులు లేక ఆరుబయటే పాఠ్యాంశాలను బోధిస్తున్నామని, ప్రహరీ నిర్మాణం కోసం, అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని విద్యాశాఖ ఉన్నత అధికారులకు నివేదిక రూపంలో అందజేసినా ఎటువంటి స్పందన లేదని హెచ్ఎం పద్మారెడ్డి తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రాంపూర్ పాఠశాలకు నిధులను మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సిబ్బందితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

యూనివర్సిటీ నిర్మాణానికి భూమిని గుర్తించాలి

తమ్మాయిపల్లిలో భూమిని పరిశీలిస్తున్న కలెక్టర్

పాపన్నపేట, ఫిబ్రవరి 18 : జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమిని గుర్తించే ప్రకియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. పాపన్నపేట మండలంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమిని సంబంధించిన వివిధ ప్రదేశాలను కలెక్టర్ రాహుల్‌రాజ్, ఆర్డీవో రమాదేవి తహసీల్దార్ మహేందర్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి సంబంధించిన భూమిని తమ్మాయిపల్లిలో పరిశీలించినట్లు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యేకు నివాళి

పాపన్నపేట, ఫిబ్రవరి 18 : మెదక్ ఎమ్మెల్యే స్వర్గీయ పట్లోళ్ల నారాయణరెడ్డి 25వ వర్ధంతి పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్‌పేటలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకులు శశిధర్‌రెడ్డి ఆయన సమాధిపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.

నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

డిజిటల్ క్రాప్ సర్వే

శివ్వంపేట, ఫిబ్రవరి 18 : ప్రభుత్వ ఆదేశాల మేరకు శివ్వంపేట మండలంలో డిజిటల్ క్రాప్ సర్వే చేస్తున్నామని మండల వ్యవసాయాధికారిణి లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివ్వంపేట మండలంలో మొత్తం 7600 ఎకరాలు టార్గెట్ ఉండగా, ఇప్పటివరకు 2000 ఎకరాలు నమోదు చేశామని తెలిపారు. పూర్తి సర్వే చేసి డిజిటలైజ్ చేస్తామని పేర్కొన్నారు.

మహిళా సంఘాలకు బ్యాంక్ డిపాజిట్లపై అవగాహన

రామాయంపేట, ఫిబ్రవరి 18 : సహకార నిధి పేరిట ఫిబ్రవరి నెలలో పలు మహిళా సంఘాలు బ్యాంకులో డిపాజిట్ చేస్తే రెట్టింపు డబ్బులు వస్తాయని రామాయంపేట డీసీసీబీ మేనేజర్ శ్వేత పేర్కొన్నారు. మంగళవారం రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలోని హరిజన వాడలో మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సుమారు మా బ్యాంకులో పదివేల రుణం డిపాజిల్ చేస్తే వాటిని గడువు ముగిసితే రెట్టింపు దాదాపు ఇరవై వేలు డిపాజిట్ దారులకు చెల్లిస్తామన్నారు. గ్రామ మహిళా సంఘాల సభ్యురాలు, ఫీల్డ్ ఆఫీసర్ రాజు, ఎఫ్ఎల్‌సీ మహేందర్ తదితరులు ఉన్నారు.

కొప్పోల్ జాతరపై అధికారుల సమీక్ష

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి18 : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కొప్పోల్ ఉమా సంగమేశ్వర దేవాలయ ఆవరణలో నిర్వహించే జాతర ఏర్పాట్లపై తహసీల్దార్ గ్రేసీబాయి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈనెల 25 నుంచి నిర్వహించే కొప్పోల్ జాతర ఉత్సవాలు 28తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన ఏర్పాట్లపై పోలీస్, వైద్య, విద్యుత్, శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు కొప్పోల్ ఆలయం చుట్టూ పంట పొలాలు ఉన్నందున కొత్తపేట చౌరస్తా వద్ద వాహనాలు నిలిపే విధంగా చూడాలన్నారు. ఎస్సై శంకర్, వైద్యాధికారి శరీపొద్దీన్, వికాస్, ఆలయ కమిటీ సభ్యులు పద్మ బాపిరాజు, రాజశేఖర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, సీతారామారావు, కందుకూరి రవీందర్, గాండ్ల సంగమేశ్వర్, సతీశ్‌గౌడ్, శంకర్ గౌడ్, ప్రభులు సార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా ఎండ్లబండ్ల ఊరేగింపు

నిజాంపేట, ఫిబ్రవరి18 : మండలంలోని వెంకటాపూర్(కె)లో శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి జాతర వైభవంగా కొనసాగుతున్నది. ఉత్సవాల్లో భాగంగా ఎండ్లబండ్ల ఊరేగింపు, రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. బైండ్ల సభ్యుల ఆటపాటలతో లక్ష్మీనర్సింహాస్వామి ఆలయానికి ఎండ్లబండ్లు తరలివెళ్లాయి. కార్యక్రమంలో గ్రామపెద్దలు సత్యనారయణరెడ్డి, దయాకర్, మధుసూదన్‌రె డ్డి, సిద్ధి రాములు, మహిపాల్, పెంట య్య, భాస్కర్‌గౌడ్, కైలాస్, నందు ఉన్నారు.

గడ్డివాము దగ్ధం

రామాయంపేట, ఫిబ్రవరి 18 : ప్రమాదవశాత్తు గడ్డి వాము దగ్ధమైన సంఘటన రామాయంపేట మండలం దామరచెర్యలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే.. గ్రామానికి చెందిన దండు మహేశ్ తన వ్యవసాయ బావి వద్ద గడ్డి వామును ఏర్పాటు చేశారు. అటవీశాఖలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మహేశ్‌కు చెందిన గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. దీంతో సుమారు రూ. 20వేల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక శకటం సిబ్బంది మంటలను ఆర్పింది. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

స్వయంపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 18 : మండల పరిధిలోని టి.మాందాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు.

వరికి తక్కువ మోతాదులో యూరియా వాడాలి

కౌడిపల్లి, ఫిబ్రవరి 18 : ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో మొగిపురుగు, అగ్గితెగులు, బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు రోగాలను గుర్తించామని కౌడిపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు పుణ్యవతి అన్నారు. మంగళవారం మండలంలో నిబతుకమ్మతండాలో అధికారి స్వప్నతో కలి